# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 08 ఆగస్టు, 2026 | పేజీలు :08


## ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ఎ.రాజ్‌కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, ఈపోస్ స్టాక్,రికార్డులను పరిశీలించి, ఎంఆర్పీ ధరలకే నాణ్యమైన ఎరువులు విక్రయించాలని,ఫర్టిలైజర్ నిర్వాహకులకు సూచించారు.అవకతవకలకు పాల్పడితే ఎఫ్‌సీఓ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి హెచ్చరించారు.

# చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ లోని శ్రీ శ్రీనివాస చేనేత సొసైటీ వద్ద పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. భక్త మార్కండేయ, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మ ణ్ బాపూజీ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చేనేత కార్మికులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, చేనేత సొసైటీ కంపౌండ్ వాల్ కు రూ.10 లక్షలు, పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ పూర్తి స్థాయి నిర్మాణా పనులకు రూ.5 లక్షలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. స్థానిక చేనేత సొసైటీ బకాయిల మాఫీ కోసం చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చేనేత కార్మికుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, వాటి పరిష్కారానికి పూర్తిస్థాయిలో తనను వినియోగించుకోవాలని కోరారు.చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, కమీషనర్ రమేష్,జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రామ్మూర్తి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్, ఓదెల దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, డైరెక్టర్ సామల యమున హరికృష్ణ, చేనేత సొసైటీ అధ్యక్షురాలు గోలి పద్మ శ్రీనివాస్,కౌన్సిలర్ గాదాసు మంజుల రవి, జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు మేరుగు యాదగిరి,మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండ మురళి, పోపా జిల్లా కార్యదర్శి సామల రాజేంద్ర ప్రసాద్, తుమ్మ రాములు, పల్లా సురేష్, కుమార్ కిషోర్, గోరెమియా, కామని వెంకట రమణ,ఎలిగేటి రమేష్,ఎల్లెరాజు,సామల రాకేష్, లతో పాటు పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల నిరసన




**ప్రజాపక్షం/మెట్‌పల్లి:**యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మెట్‌పల్లి విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ఎదుట శుక్రవారం విద్యుత్ ఉద్యోగులు,కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ రంగం ప్రజలకు అత్యంత కీలకమైన సేవా రంగమని, ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రైవేటీకరణ చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే ఉద్యోగుల భద్రతతో పాటు ప్రజలకు అందే విద్యుత్ సేవల నాణ్యతపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. విద్యుత్ సంస్థలను లాభాపేక్షతో కాకుండా ప్రజాసేవ దృక్పథంతో నిర్వహించాలని, ప్రైవేటీకరణ నిర్ణయాలను ప్రభుత్వం పునఃసమీక్షించి వెంటనే విరమించుకోవాలని కోరారు.నిరసన కార్యక్రమంలో జేఏసీ జిల్లా చైర్మన్ అజీజ్, మెట్‌పల్లి డివిజన్ జేఏసీ చైర్మన్ మునుగురి లక్ష్మ ణ్, కార్యదర్శి హరి ప్రసాద్, జేఏసీ నాయకులు లక్కంపల్లి సురేష్, ఎండీ కరీం, శంకరయ్య, రవీందర్, భోయినపల్లి అశోక్,మహేష్, కమలాకర్, శరణ్య, లక్ష్మి, రాజమ్మ,మౌనికతో పాటు పలువురు విద్యుత్ ఉద్యోగులు,కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతి పనికి గడువు విధించి నిర్మాణాలు చేయాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి దానికి గడువు విధించి.. నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం దేవాదాయ శాఖ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, ఎన్పీడీసీఎల్, నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్మికుల సంఖ్యను మరింత పెంచి.. పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. రాజరాజేశ్వర ఆలయానికి చెందిన నూతన గోశాల పనులపురోగతిపై అడిగి తెలుసుకొని, అధికారులకు పలు సూచనలు చేశారు. గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో మిగతా వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. టాయిలెట్ల నిర్మాణం, నిర్వహణ తదితర అంశాలపై పర్యాటక శాఖ, వేములవాడ మున్సిపల్ శాఖ అధికారులకు సూచనలు చేశారు. బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు చేపడుతున్న 80 ఫీట్ల రహదారి విస్తరణ పనుల పురోగతిపై ఆరా తీశారు. రహదారి నిర్మాణం, ఇరువైపులా మురుగు కాలువ నిర్మాణ తుది దశ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ టవర్ల నిర్మాణ పనులను త్వరితగతిన మొదలు పెట్టాలని సూచించారు. జిల్లా వైద్య కళాశాల, బాలుర, బాలికల హాస్టళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, ఆలయ ఈఈ రాజేష్, ఎన్ పీడీసీఎల్ ఈఈ వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వీటీఏడీఏ తదితరులు ఉన్నారు.



# మాకు రక్షణ కల్పించండి



**ప్రజాపక్షం/గన్నేరువరం:** ఏళ్లుగా నివాసం ఉంటున్న మా భూమిని కొంతమంది కావాలని ఆక్రమించుకునే ప్రయత్నం చేయడంతో పాటు కుల వివక్ష చూపిస్తూ గ్రామం నుంచి వెలివేసే ప్రయత్నం చేస్తున్నారని పోలీసులు తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరుతూ కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన కుర్ర హరీశ్ కుటుంబం శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం కోశాధికారి మాతంగి శంకర్, బహుజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కన్నం లక్ష్మణ్ లు ఈ కుటుంబానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాతల కాలం నుంచి అన్ని హక్కులు కలిగి ఉన్న కుటుంబం నుంచి భూమిని లాక్కోవాలని కొంత మంది గిట్టని వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని కేవలం మూడు సంవత్సరాలు మోకా మీద ఉంటే ప్రభుత్వం వారికి పట్టా అందజేస్తుందని అలాంటిది ఎన్నో సంవత్సరాలుగా ఉన్న నిరుపేద ఎరుకల కుటుంబాన్ని ఖాళీ చేయించడం తగదని అన్నారు. పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ నిర్వహించి కుల దూషణ చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ పరిస్థితిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని కుటుంబం కోసం పోరాడుతామని హెచ్చిరించారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా విమలక్క జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు, తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ చైర్‌పర్సన్, తెలంగాణ ఉద్యమ గాయని విమలక్క జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని వీబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాధ వృద్ధుల ఆశ్రమంలో శుక్రవారం టఫ్ కరీంనగర్ జిల్లా పూర్వ అధ్యక్ష,కార్యదర్శులు బొల్లం లింగమూర్తి, బిజిగిరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధులకు అన్న ప్రసాద వితరమ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విమలక్క తెలంగాణ ఉద్యమ సమయంలో తన ఆట పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతూ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో విమలక్క కీలకపాత్ర పోశించిందన్నారు. ప్రజా ఉద్యమాలతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆమె క్రియాశీలంగా పని చేసిందని కొనియాడారు. స్వరాష్ట్రంలో ప్రజల సమస్యల కోసం విమలక్క నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె నారాయణ గౌడ్, కలర్ సత్తన్న, గొడిశల రమేశ్ గౌడ్, లింగంపల్లి సత్యనారాయణ, పూసాల సంపత్, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు ఎంతో మేలు

**ప్రజాపక్షం/వీర్నపల్లి :** తల్లిపాలే బిడ్డకు ఎంతో మేలు అని వన్‌పల్లి గ్రామ సర్పంచ్ తడగొండల సాయిలు అన్నారు. శుక్రవారం ఆయన అంగన్‌వాడీలను ఉద్దేశించి మాట్లాడారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా పిల్లలకు పౌష్టికాహార పదార్థాలు బాలామృతంతో పాటు పాలు గుడ్లు గర్భిణులకు అందించాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేలోత్ తిరుపతి, కార్యదర్శి లక్ష్మన్, అంగన్‌వాడీ టీచర్లు రాధిక, పద్మ,ఏఎన్‌ఎం మంజుల, ఆశావర్కర్లు ప్రేమలత, స్వప్న, సరిత, వివో దేవలక్ష్మి, వార్డు సభ్యులు, గర్భిణులు ఉన్నారు.

**ఉచిత వైద్య శిబిరం...**

వన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఆకాష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తడగొండ సాయిలు, ఉప సర్పంచ్ కేలోత్ తిరుపతి, ఏఎన్‌ఎం మంజుల, ఆశ కార్యకర్తలు ప్రేమలత, సరిత, స్వప్న పాల్గొన్నారు.

## అందరి భాగస్వామ్యంతో ఆదర్శ గ్రామ నిర్మాణం సాధ్యం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలని మహాత్మా గాంధీ పేర్కొన్నట్లుగా గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధించి ఆదర్శ గ్రామాలుగా రూపుదిద్దుకోవాలంటే ప్రతి గ్రామస్థుడి భాగస్వామ్యం అత్యంత అవసరమని జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు. శుక్రవారం జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో ఆదర్శ గ్రామం ఆవశ్యకత అనే అంశంపై మినీ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశారు. సమిష్టి నిర్ణయాలు, ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు. సర్పంచ్ మక్కమల్ల తిరుమల వెంకటేశ్ మాట్లాడుతూ బాల వికాస సంస్థ తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం సువర్ణ అవకాశమని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజా ప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులందరితో కలిసి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్, బాలవికాస కోఆర్డినేటర్లు కె.సుమలత, ఏ.స్వాతి, ఆసియా, కారోబార్ లింగమూర్తి, పంచాయతి కార్యదర్శి అంజిరెడ్డి, వార్డు సభ్యులు సురేశ్, సాయిరాం, హసీనా, శ్రీనివాస్, సాగరిక, కళ్యాణి, రాజమణి, శశివదన, ఆంజనేయులు, చంద్రమౌళి, రాజు, ఆశా వర్కర్లు, సీఏలు, అంగన్వాడి టీచర్లు, యువజన నాయకులు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే విస్తృత స్థాయి సమీక్ష




**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులతో విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, వ్యవసాయం, మిషన్ భగీరథ, విద్య, వైద్యం, సంక్షేమ పథకాల అమలుపై శాఖల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు ఏలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. యూరియాను యాప్ ద్వారా కాకుండా నేరుగా ఎరు వుల షాపుల ద్వారా రైతులకు అందిం చాలని సమావే శంలో తీర్మాణం చేశారు. అలాగే డిఏపిను ఇతర ఎరు వులతో లింక్ చేయకుండా రైతు లకు అందుబాటులో ఉంచాలని కోరారు. పక్కనే ఉన్న పెద్దపల్లి, మానకొండూర్ ప్రాంతాల్లో ఆన్‌లైన్ లేకుం డానే ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలించేందుకు అనుమ తులు ఇస్తున్నారని మరి హుజురాబాద్ నియోజకవ ర్గంలో ట్రాక్టర్లపై ఎందుకు కేసులు పెడుతున్నారని అ ధికారులను ప్రశ్నించారు. అధికారులు 12 గంటల విద్యుత్ ఇస్తు న్నామని చెబుతున్నారని కాని ప్రభుత్వం 24 గంటలు విద్యుత్ ఇస్తుందని అబద్దం చెప్పడం సరికాదని ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండల అభి వృద్ధి అధికారి, తహసీల్దార్, పాల్గొన్నా రు.

## బిఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలి

**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర మండలంలోని నారాయణపూర్ ముంపు గ్రామ సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం వాడుకుంటోందని గంగాధర మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మేచినేని నవీన్ రావు విమర్శించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నారాయణపూర్‌ను ముంపు గ్రామంగా ప్రకటిస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు ప్రజలకు బహిరంగంగా హామీ ఇచ్చారని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెల రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పి నేటికి మాట నిలబెట్టుకోలేదని అన్నారు. ప్రజలు తమకు ఇచ్చిన హామిలను అమలు చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే దానిని బిఆర్ఎస్ ప్రేరేపించిందంటూ తప్పుడు ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. సమస్యను పరిష్కిరంచాలి కానీ ప్రశ్నించినవారిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రజలకు ఎప్పుడూ వాస్తవ పరిస్థితులను వివరించారని సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించి సాధ్యాసాధ్యాలపై ప్రజలకు స్పష్టత ఇచ్చారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ నాయకులు అసాధ్యమైన హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా బిఆర్ఎస్‌పై నిందలు వేయడం సరికాదన్నారు. నారాయణపూర్ మాత్రమే కాకుండా నియోజకవర్గంలోని 33 గ్రామాల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గర్శకుర్తిని మండలంగా చేస్తామని కుడి కాలువ సమస్యను పరిష్కరిస్తామపతిపక్షాన్ని విమర్శించడం వల్ల ప్రభుత్వ వైఫల్యాలను దాచలేరని బిఆర్ఎస్‌పైబురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. గ్రామ సమస్యను సున్నితంగా పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని హితవు పలికారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలే తగిన రాజకీయ తీర్పు ఇస్తారని అన్నారు. నారాయణపూర్ గ్రామ సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రజలపై పెట్టడం కాకుండా వారితో చర్చించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు జోగు లక్ష్మీరాజం, ఎండి నసీరోద్దీన్, శ్రీమల్ల మేఘరాజ్, వడ్లూరి ఆదిమల్లు, మధుసూదన్ రెడ్డి, నేరెళ్ల అయిలయ్య, దోమకొండ మల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బూరగుపల్లిలో ఘనంగా బోనాల వేడుక

**ప్రజాపక్షం/గంగాధర :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకైన బోనాల పండుగను గంగాధర మండలం బూరుగుపల్లిలోని అక్షర బట్టర్ ఫ్లై స్కూల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పిల్లలు భక్తి శ్రద్ధలతో అలంకరించిన బోనాలతో హాజరై కనువిందు చేశారు. అబ్బాయిలు పోతరాజుల, పులి వేషాధారణలు చేసి డాన్స్‌లు చేస్తూ ఆకట్టుకున్నారు. విద్యార్థులు బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేస్తూ బోనాలను పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి బోనం సమర్పించారు. బోనాల ప్రాముఖ్యతను తెలంగాణ సంప్రదాయాలను గురించి కరస్పాండెంట్ మినుకల మునీందర్, డైరెక్టర్ రాధ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో స్థానిక పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నేతన్న విగ్రహాన్ని పూలతో అలంకరించి పద్మశాలి నాయకులు పూలమాలలుల వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిందం ఆంజనేయులు, పస్త్రోత్పత్తి వ్యాపారులు సంఘం అధ్యక్షుడు అలువాల విఠోభ మాట్లాడుతూ సమాజంలో నేత కార్మికులు, పద్మశాలీల పాత్ర కీలకమని అన్నారు. నేతన్న తయారు చేస్తున్న గుడ్డ ఉత్పత్తి ద్వారానే ప్రతి వ్యక్తి వస్త్రధారణ ధరించగలుగుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిందం రాజమౌళి, అలువాల రాజేశం, చిందం శేఖర్, చిప్ప చక్రపాణి, అలువాల తిరుపతి, అన్నల్ దాస్ వెంకటాద్రి, అన్నల్‌దాస్ శ్రీనివాస్, గుండా రాజేశం, చిందం సత్యనారాయణ , కోశాధికారి బొల్లబత్తిని నగేశ్, అలువాల శ్రీశైలం, గడ్డం నారాయణ, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బడుగు కుటుంబానికి అండగా నిలిచిన అంబాల ప్రభాకర్

**ప్రజాపక్షం/జమ్మికుంట :** ఆపదలో ఉన్న ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు బహుజన సమాజ్ పార్టీ హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జి డా.అంబాల ప్రభాకర్. సుమారు 5 సంవత్సరాల క్రితం సుమలత అనే మహిళ మెదడు సంబంధిత తీవ్రమైన అనారోగ్యానికి గురై నాలుగు సార్లు శస్త్ర చికిత్స చేయించుకోగా లక్షల్లో అప్పులు అయ్యాయి, ఆ క్లిష్ట పరిస్థితిలో దాతల సహకారంతో ఆమెకు ఆర్థిక సహాయం అందేలా డా.అంబాల ప్రభాకర్ కృషి చేసినట్లు తెలిపారు. అలాగే జమ్మికుంట సెటింట్ జోసెఫ్ హై స్కూల్ కరస్పాండెంట్ సునీల్ సహకారంతో ఏలాంటి ఫీజులు లేకుండా ఆమె ఇద్దరు పిల్లలకు గత 5 సంవత్సరాల నుంచి నాణ్యమైన ఉచిత విద్యతోపాటు ఉచిత బస్సు సౌకర్యం అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబానికి అండగా ఉండాల్సిన తండ్రి పోక్సో చట్టం కింద కేసు నమోదై జైలులో ఉన్నాడు. పిల్లల భద్రత భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని వారిని గురుకుల పాఠశాలలో చేర్పించేందుకు ప్రయత్నం చేస్తున్నానని అంతేకాకుండా ఈ కుటుంబానికి దాతల సహకారం అవసరమని డా.అంబాల ప్రభాకర్ విజ్ఞప్తి చేస్తున్నాడు. సేవాభావం కలిగిన దాతలు ముందుకు వచ్చి ఈ తల్లిబిడ్డలకు అండగా ఉండాలని కోరారు.

## ఘనంగా బోనాల వేడుకలు

**ప్రజాపక్షం/చందుర్తి :** తెలంగాణా సంస్కృతి సంప్రదాయలకు ప్రతీక అయిన ఆషాఢ మాస బోనాల వేడుకలు మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.చిన్నారుల వివిధ వేషాధారణలు , పోతురాజుల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.విద్యార్థినులు పాఠశాల ఉపాధ్యాయురాళ్ళ తో కలిసి బోనాలు వండి సాంప్రదాయక దుస్తుల్లో అమ్మవారికి బోనం సమర్పించారు. ఆషాఢ మాసం లో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించడం పూర్వీకుల నుండి వస్తున్న సాంప్రదాయం అని పాఠశాల కరస్పాండెంట్ అన్నారు.పాఠశాలలో పలు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తు పిల్లలకు విద్యార్థి దశ నుండే మన సంస్కృతి సంప్రదాయల పట్ల అవగాహణ కల్పిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని , అధ్యాపక బృందాన్ని గ్రామస్తులు అభినందించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/రామగిరి:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై రామ గుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ సంబంధిత అధికారులతో శుక్రవారం జీ.యం కార్యాలయం నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఆగస్టు 15న నిర్వహించే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జి.ఎం కార్యాలయాల ఆవరణ లో ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము, తదుపరి పాఠశాల విధ్యార్ధిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ తెలిపారు. వేడుకలకు వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతమయ్యేలా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్వోటుజియంలు బండి సత్య నారాయణ, యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ వివిధ గనుల సంక్షేమ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర స్థితిలో రక్తదానం



**ప్రజాపక్షం/ముత్తారం :** కరీంనగర్‌లోని ఆదర్శ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఒక రోగికి అత్యవసర ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరమైంది.బాధితుల కుటుంబ సభ్యులు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ గ్రామానికి చెందిన రజిత ఫౌండేషన్ నిర్వాహకులు మొగిలి శ్రీనివాస్‌ను సంప్రదించారు.ఫౌండేషన్ ప్రతినిధులు వెంటనే స్పందించి, గ్రూపు సభ్యుడైన కొండిల్ల సతీష్‌కు సమాచారం అందించారు. సమయం వృథా చేయకుండా సతీష్ వెంటనే ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. సమయానికి స్పందించి రక్తాన్ని అందించిన కొండిల్ల సతీష్‌ను,రజిత ఫౌండేషన్ నిర్వాహకులను బాధితుని కుటుంబ సభ్యులు,గ్రామస్తులు అభినందించారు.ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

## యూనివర్సల్ స్కూల్‌లో బోనాల సంబరాలు

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్‌లోని యూనివర్సల్ ఐఐటి ఫౌండేషన్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆషాఢ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా సాంప్రదాయ దుస్తులతో పాల్గొన్నారు. పోతరాజు వేషాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బోనాలతో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. పాఠశాల నిర్వాహకుడు మహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ లు విద్యార్థులకు సంస్కృతి పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. పాఠశాల ఆవరణంతా ఉదయం నుంచి సాయంత్రం వరకు బోనాల సందడి నెలకొంది.

## తల్లిపాలే పసివారి ఆరోగ్యానికి మూలం

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణ 6వ వార్డు అంబేద్కర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. గర్భిణులకు సామూహిక శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు చేపట్టారు. ఐసిడిఎస్ రామగుండం ప్రాజెక్టు సూపర్‌వైజర్ లక్ష్మి హాజరై తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రాపోలు కుసుమ కుమారి పాల్గొని తల్లులు, పిల్లలకు చీరలు, పలకలు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు లగిశెట్టి సబిత, సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు.

## జోయాలుక్కాస్‌లో బ్రిలియన్స్ డైమండ్ జ్యువెల్లరీ షో



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** ప్రపంచ వ్యాప్తంగా అత్యం త ఆదరణ పొందిన ఆభరణాల సంస్థ అయిన జోయాలుక్కాస్ కరీంనగర్‌లో తమ అద్భుతమైన బ్రిలియన్స్ డైమండ్ జ్యువెల్లరీ షోను శుక్రవారం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ పి.వెంకటరమణ, ప్రముఖ గైనకాలజిస్ట్ డా.విజయలక్ష్మి, జోయాలుక్కాస్ రీజనల్ మేనేజర్ సునీల్ పి.ఎస్, వినియోగదారులు ఇతర ప్రముఖులతో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రదర్శన వజ్రాభరణాలలో నైపుణ్యం, సొబగులు, సరికొత్త ఆవిష్కరణల అపురూప వేడుకను అందిస్తుందని నిర్వాహకులు తెలిపారు. బ్రిలియన్స్ డైమండ్ జ్యువెల్లరీ షో అనేది వజ్రాల శాశ్వతమైన ఆకర్షణకు ఆభరణాల రూపకల్పనలో పరిపూర్ణతకు నివాళి అని తెలంగాణలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి పండుగ సమయంలో జరిగే ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, ప్రత్యేకత, అత్యుత్తమ కళాత్మకతను ప్రతిబింబించే డిజైన్‌లను ప్రదర్శిస్తున్నట్లు గ్రూప్ చైర్మన్ ఎండి డా.జోయ్‌అలుక్కాస్ ఈ సందర్భంగా తమ సందేశాన్ని తెలిపారని అన్నారు. ఈ ప్రదర్శన ఈనెల 23 వరకు తెలంగాణలోని కరీంనగర్ షోరూంలో మాత్రమే ఉంటుందని ప్రదర్శన సమయంలో 1 లక్ష అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలు కొనుగోలు చేసిన ప్రతి వినియోగదారునికి ఒక ఉచిత బంగారు నాణెం అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా అతిథుల క్యాట్‌వాక్ ప్రదర్శన, డైమండ్ జ్యువెల్లరీ ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## సమాజ సేవే చిరస్మరణీయమైన నివాళి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సమాజ సేవే చిరస్మరణీయమైన నివాళి అని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీకి చెందిన కీర్తిశేషులు రాజు జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని 8వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు,నోట్‌బుక్స్,ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం స్థానిక వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,8వ వార్డు కౌన్సిలర్ చింతల రాజు మాట్లాడుతూ కీర్తిశేషులు రాజు సేవా భావాన్ని స్మరించుకుంటూ ఆయన జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడం, వృద్ధులను ఆదరించడం వంటి కార్యక్రమాలు సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు.కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, కీర్తిశేషులు రాజు ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి ఏడాది ఆయన జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో చిలుక రాజేశం, ఉపాధ్యాయులు,విద్యార్థులు,స్థానిక ప్రజాప్రతినిధులు,కాలనీ ప్రముఖులు,అభిమానులు పాల్గొని కీర్తిశేషులు రాజుకు ఘనంగా నివాళులర్పించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయిలో ప్రభుత్వ పని దినాల్లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలందరికీ తెలిసేలా క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ, జలాశయాలు, చెరువుల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం ద్వారా క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి ఎంపీడీఓలు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని, మండల స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులందరూ హాజరయ్యేలా ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, వాటిని జాప్యం చేయకుండా పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే యూడీఐడీ కార్డుల జారీ ప్రక్రియకు సంబంధించి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ సమీక్షలో డీఆర్ఓ జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు శ్రీధర్ బాబు, కేవస్ బీ కుమారి, సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కూలీ మృతి

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కేషనపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా,మరో వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మేసన్ కూలీగా పనిచేస్తున్న జాడి రాజేందర్ (56)తన కుమారుడు శంకర్‌తో కలిసి ద్విచక్ర వాహనం ఏపీ 15 ఏడబ్ల్యూ 7923 పై ఇంటికి బయలుదేరారు.ఈ క్రమంలో కేషనపల్లి గ్రామ సమీపంలోకి రాగానే,రోడ్డుపై నిలిపి ఉంచిన టీఎస్ యూడీ 0150 డీసీఎం వ్యాన్ ను వీరి బైక్ వెనుక నుండి బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రాజేందర్ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ఆయన కుమారుడు శంకర్ స్వల్ప గాయాలతో ప్రమాదం నుండి క్షేమంగా బయటపడ్డాడు. సమాచారం అందుకున్న ముత్తారం ఎస్సై రవికుమార్ తన సిబ్బందితో కలిసి వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. ప్రమాద వివరాలను సేకరించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంథని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

## నాలాలపై అక్రమ కట్టడాలు.. కూల్చేస్తాము..!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** కాలువలపై అక్రమ నిర్మాణాలు చేపడ్తే కఠిన చర్యలు తీసుకుంటామని తక్షణం వాటిని కూల్చివేస్తామని రామగుండం మేయర్ మహంకాళి స్వామి హెచ్చరించారు. శుక్రవారం నగరపాలక 3వ డివిజన్ ప్రశాంత్‌నగర్, వినాయక్ నగర్ లలో కార్పొరేటర్ వద్దూరి రవితో కలిసి సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. కాలువలపై అక్రమ నిర్మాణాల వల్ల కాలువల్లో నీరు, చెత్త చెదారం నిలిచి ఇళ్లలోకి వరద వస్తోందన్నారు. అక్రమ నిర్మాణాల తొలగింపుపై చర్యలు తీసుకోవాలని నగరపాలక అధికారులను ఆయన ఆదేశించారు.

## తల్లిపాలు..బిడ్డకు ప్రాణవాయువు..!

**ప్రజాపక్షం/అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం సోమనపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శిశు ఆరోగ్యానికి తల్లిపాలే శ్రీరామరక్ష అని పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ అనిల్ కుమార్, డిహెచ్ అండ్ఎఫ్‌డబ్ల్యు అధికారి డాక్టర్ అరుణ తల్లులకు అవగాహన కల్పించారు.సర్పంచి గుంట బాపు, ఉప సర్పంచి ఏర్రోజు సత్యనారాయణ, కార్యదర్శి కిషోర్, ఎఎన్ఎం పి.లలిత, ఆశా కార్యకర్త ఎన్.రత్నకుమారి, శశికళ, ఆయా పాల్గొన్నారు.

## గోలివాడ గ్రామాభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి కొలిపాక చంద్రారెడ్డి, ఉప సర్పంచి బొడ్డు ఉమారాణి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్లను త్వరలోనే మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 'బ్యూటిషియన్'తో మహిళలకు ఉపాధి

**ప్రజాపక్షం/గోదావరిఖని:** రామగుండం ఎన్‌టిపిసి సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా 3 నెలలపాటు మహిళలకు బ్యూటిషియన్ కోర్సులో శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి అవకాశాల ద్వారా సమీప గ్రామాల మహిళలకు సాధికారత కల్పించే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి సీనియర్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్తు సరఫరాను శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిలిపివేయనున్నట్లు ఎన్పీడీసీఎల్ అంతర్గాం ఎ.ఈ. తెలిపారు. ఆకెనపల్లిలోని 33 కెవి విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మత్తుల కారణంగా విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

# బోనాల సందర్భంగా శ్రీ మహాలక్ష్మి ఆలయంలో వన మహోత్సవం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** ఆషాఢం బోనాల పండుగ సందర్భంగా వనమహోత్సవంలో భాగంగా మెట్‌పల్లి శ్రీ మహాలక్ష్మమ్మ దేవాలయ ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పచ్చదనం పెంపొందించడంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ అడ్లూరి రాములు,సీఐ సురేష్ బాబు,ఎస్సై పబ్బ కిరణ్ కుమార్,మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు,పట్టణ ప్రముఖులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



## కొత్త పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కొత్త పెన్షన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎంపీడీఓ సీహెచ్ గణేష్ తెలిపారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ గణేష్ శుక్రవారం మాట్లాడుతూ వితంతువులు,దివ్యాంగులు,ఒంటరి మహిళలు,గీత, చేనేత కార్మికులు, ఫైలేరియా,డయాలసిస్ బాధితులు,అర్హులైన వారు పెన్షన్ కోసం అయా గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

## ఘనంగా ఆషాఢ మాస బోనాల మహోత్సవాలు

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల పట్టణంలోని సిద్ధార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక రవీంద్ర ప్లే స్కూల్లో ఘనంగా ఆషాడ మాస బోనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని ట్రస్మా జిల్లా అధ్యక్షులు బి శ్రీధర్ రావు , పాఠశాల చైర్మన్ మంజుల రమాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులు పాఠశాల నుండి స్థానిక గాజుల పోచమ్మ ఆలయం వరకు పెద్ద సంఖ్యలో బోనాలతో ర్యాలీగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు.విద్యార్థులు చేసిన నృత్యాలు పోతరాజు వేషాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మంజుల రమాదేవి, పాఠశాల డైరెక్టర్స్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు బి శ్రీధర్ రావు,బి. హరిచరణ్ రావు, బి. రజిత,బి. అజిత,జె.మౌనిక,జె. రాజు, రవళి తో పాటు గాజుల పోచమ్మ,ఆలయ చైర్మన్ గాజుల రాజేందర్,తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్:** జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీలకు బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు.శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు అందించాలని తొలి ఆరు నెలల పాటు శిశువుకు పూర్తిగా తల్లిపాలనే ఇవ్వాలని సూచించారు.తల్లిపాల ద్వారా శిశువులో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఎదుగుతాడని వివరించారు. అనంతరం ఏడు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన జరిపించి,ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు గుడ్లు, బాలామృతం టి.హెచ్.ఆర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్,గంగరాజం, పంచాయతీ కార్యదర్శి హుమేరా,శిరీష, సంకోజి పద్మారాణి, గర్భిణీలు, బాలింతలుపాల్గొన్నారు.

## వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాలు, గోరింటాకు వేడుకలు




**ప్రజాపక్షం/హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం సింగాపురంలోని వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం బోనాలు, గోరింటాకు కార్యక్రమాన్ని విద్యార్థులు, అధ్యాపకులు ఎంతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థినిలు సంప్రదాయ వస్త్రాధారణలో బోనాలను తలపై మోసుకుంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు గోరింటాకు పెట్టుకుని, సంప్రదాయ పాటలు, నృత్యాలతో సందడి చేశారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కళాశాల ప్రాంగణం రంగురంగుల అలంకరణలతో సాంస్కృతిక వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ టి. అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు తెలంగాణ ఆచారాలు, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కూడా పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి. అజయ్ కుమార్, జి. తిరుపతి, కోమల, రమాదేవి, హరీష్, సదయ్య, మహేష్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనార్టీ మహిళలకు కాంగ్రెస్ చేయూత



**ప్రజాపక్షం/కోరుట్ల :** ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం కింద వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అనాథలు, అవివాహిత మహిళలకు రూ. 50,000/ అక్షరాల యాభై వేలు ఆర్థిక సహాయం అందిస్తారు. వారు చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభించడానికి, స్వయం ఉపాధి కల్పించుకోడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు.కోరుట్ల పట్టణంలో ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద కోరుట్ల పట్టణానికి చెందిన మైనార్టీ మహిళలు ఎంపికైన 17 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.50 వేల రూపాయల విలువైన చెక్కులను కోరుట్ల మున్సిపల్ మహిళా స్వశక్తి భవనంలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి అవకాశాలను ప్రతి లబ్ధిదారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత, వైస్ చైర్మన్ షాహెద్ ఉల్ అహద్, కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/కోరుట్ల : జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని కోరుట్ల పట్టణంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జిల్లా దీపారాణి–ధనుంజయ్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక చేనేత సహకార సంఘం అధ్యక్షుడు గోనె శంకర్ చేనేత పతాకాన్ని ఆవిష్కరించి చేనేత కార్మికుల సేవలను కొనియాడారు.అనంతరం చేనేత రంగానికి విశేష సేవలందిస్తున్న ఎంబేరి భూమేశ్వర్,అందే వెంకటి, కటుకం రాజగంగారం, దాసరి దేవయ్య,గోడ్డుబర్ల జనార్ధన్,అల్లె శంకరయ్య (ముంబాయి),మ్యాకల రాజయ్య,ఎక్కలదేవి సురేందర్, చింతకింది శ్రీరాములు,కటుకం నారాయణ తదితర చేనేత కార్మికులను శాలువాలు,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చేనేత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని,చేనేత కార్మికుల కృషిని ప్రతి ఒక్కరూ గుర్తించి వారి ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్,శ్రీ శివమార్కండేయ కోటినవదుర్గ దేవాలయ చైర్మన్ జిల్లా ధనుంజయ్, పద్మశాలి సంఘ నాయకులు గడ్డం మధు, ఎంబేరి నాగభూషణం,అడెపు మధు, జిందం లక్ష్మీ నారాయణ,మిట్టపల్లి శ్రీనివాస్ (ముంబాయి),పెండెం గణేష్, కట్కం జగదీశ్వర్, చింతకింది భూమానందం,అడెపు నరేష్ కుమార్,పద్మశాలి సంఘ ఉపాధ్యక్షుడు కటుకం వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవి కుమార్, రాజేశ్వర్, గూడూరు చంద్రకాంత్, అల్లె లక్ష్మీ నారాయణ,మాసం శంకర్,మహిళా నాయకులు మచ్చ కవిత,గడ్డం సంజీవరాణి,తదితరులు పాల్గొన్నారు.

## రేగుంట గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** రేగుంట గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఎంతో కృషి చేస్తూ సహాయ సహకారాలు అందిస్తున్నారని గ్రామ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే నిధులతో గ్రామంలోని బైపాస్ కాలనీ, వడ్డెర కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పూర్తి చేశారు.అడిగిన వెంటనే నిధుల మంజూరుకి కృషి చేసి సహకరించిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరపున సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినీత, కారోవార్ సుధాకర్, వార్డ్ మెంబర్ కత్తి నరేష్, నాయకులు తిరుపతి రెడ్డి, నల్ల రాజేశం, లక్పతి రెడ్డి,శేఖర్ రాజు,రఘు, ఎల్లయ్య నరసయ్య, తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కల్లపల్లి 33/11 కెవి సబ్ స్టేషన్ లో నెల వారి నిర్వహణ మరమ్మత్తులు జరుగుతున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం 03.00 గంటల నుండి 04.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు మల్యాల ట్రాన్స్కో ఏ ఈ దయానందు పత్రిక ప్రకటనలో తెలిపారు.దీని వలన మల్యాల,తక్కల్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో మల్యాల,ముత్యంపేట,రాజారాం,నూకపల్లి,మల్యాల క్రాస్ రోడ్,తక్కలపల్లి,మ్యాడంపల్లి,మానాల గ్రామాల వినియోగదారులకు,వ్యవసాయబావులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏ ఈ తెలిపారు.

## తెలంగాణ సంస్కృతిక, సంప్రదాయ వేషధారణలో రాఘవేంద్ర స్కూల్ విద్యార్థులు

**ప్రజాపక్షం/ముస్తాబాద్:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ వాతావరణం ముస్తాబాద్ మండలంలోని రాఘవేంద్ర పాఠశాలలో ముందుగానే నెలకొంది. పాఠశాల కరస్పాండెంట్ నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం పాత బస్టాండ్ బోనాల పండుగ వేడుకలను నిర్వహించారు. చిన్నారులు వివిధ పౌరాణిక, జానపద వేషధారణలతో అలరించారు. అమ్మవారి రూపంలో ఓ విద్యార్థిని త్రిశూలం పట్టుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మరికొందరు విద్యార్థులు పోతురాజుల వేషధారణలో చేసిన ప్రదర్శనలు,అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయులు అపర్ణ, భాను, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు మెంబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలని సిరిసిల్ల బిజెపి యువ మోర్చా పట్టణ అధ్యక్షులు వంగ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని డిగ్రీ ఇంటర్ కళాశాలలో విద్యార్థులకు మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 15 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విద్యార్థులకు చెల్లించాల్సినవి ఉన్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు చింతలఠాణ నరేష్, ఆంజనేయులు,నేరేళ్ల శ్రీధర్, ఎల్గం అభిలాష్, ఏష సాయిదీప్ వంగ కృష్ణ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నల్ల బ్యాడ్జీలతో నిరసన

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు (టి ఎస్ యు టి ఎఫ్) ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ జిల్లా పరిషత్ హై స్కూలులో ఉపాధ్యాయులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఐదు కరువు భత్యం (డీఏ) వాయిదాలను విడుదల చేయడంతో పాటు పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి గాదె శ్రీనివాస్‌రావు, మండల అధ్యక్షుడు డి. శివకృష్ణ, ప్రధాన కార్యదర్శి టి.ఇమ్మాన్యూయల్, కార్యదర్శులు ఎస్. మమత, మహేష్, టి. సుజాత,కె. మాధురి, సుమలత,రాధిక,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం స్వాధీనం

**ప్రజాపక్షం/మందమర్రి :** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో అక్రమంగా నిల్వ ఉంచిన 1,850 కిలోల రేషన్ బియ్యాన్ని శుక్రవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విద్యానగర్ కాలనీలోని కనకయ్య ఇంటి వద్ద తనిఖీలు నిర్వహించి ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన ఈ బియ్యాన్ని జప్తు చేసినట్లు మందమర్రి సిఐ రమేష్ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ తెలిపారు. అక్రమ రేషన్ బియ్యం నిల్వలు, రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## విద్యార్థులకు స్కూల్ కిట్ల పంపిణీ

**ప్రజాపక్షం/దండేపల్లి :** దండేపల్లి మండలం నర్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రూ.1,500 విలువైన స్కూల్ కిట్లను పంపిణీ చేశారు. తెలంగాణ గిరిజన ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కోట్నాక తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై కిట్లను అందజేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో కష్టపడి చదవాలని సూచించారు. గ్రామీణ విద్యార్థులకు ప్రోత్సాహం అందించడమే తమ లక్ష్యమని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా గోరింటాకు సంబరాలు

**ప్రజాపక్షం/దండేపల్లి :** దండేపల్లి మండలం వెలగనూరు ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల బాలికలు, ఉపాధ్యాయులు స్వయంగా గోరింటాకు తయారుచేసుకొని ఒకరికొకరు పెట్టుకుంటూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజని, పద్మావతి, రమాదేవి, వీణ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల చైతన్య ర్యాలీ

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** అటవీ సంరక్షణ, పచ్చదనంతో కూడిన పర్యావరణం కోసం కాగజ్ నగర్ పట్టణంలో ఫాతిమా కాన్వెంట్ హై స్కూల్ ఈకో క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం నుండి అటవీ కార్యాలయం వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా అటవీ రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ, డిఆర్ఓ హేమలత, బయోలాజిస్ట్ ఏలం మాట్లాడుతూ అడవులు పర్యావరణ సమతుల్యతను, జీవవైవిధ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని. ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి సహజ వనరులను సంరక్షించాలని సూచించారు. విద్యార్థులు పర్యావరణ రక్షణకు చైతన్య దూతలుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ ఫ్లవరి, మదర్ మెరిటా, సిస్టర్ బెట్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### కలెక్టర్ కె. హరిత



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ టౌన్ :** ఈ నెల 15న నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ ఆర్డీఓలు లోకేశ్వర్ రావు, చెన్నూరి కిష్టయ్యలతో కలిసి అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. వేడుకల ప్రాంగణంలో పతాకావిష్కరణ, పోలీసు గౌరవ వందనం, వేదిక అలంకరణ, షామియానాలు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సాంస్కృతిక ప్రదర్శనలు, శకటాల ఏర్పాటుతో పాటు ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగుల జాబితాను ఈ నెల 12లోగా అందజేయాలని ఆదేశించారు. అగ్నిమాపక వాహనం, వైద్య శిబిరం అందుబాటులో ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో ఆనందదాయక విద్యనందించాలి

### కలెక్టర్ కె. హరిత



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** చిన్నారులకు ఆటపాటలతో కూడిన ఆనందదాయకమైన అభ్యసన వాతావరణం కల్పించి ప్రీప్రైమరీ విద్యను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. ఆసిఫాబాద్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో శుక్రవారం ప్రీప్రైమరీ సెక్షన్లు నిర్వహిస్తున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఏర్పాటు చేసిన ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రీప్రైమరీ దశ పిల్లల భవిష్యత్ విద్యకు పునాది వంటిదని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలపై చదువు ఒత్తిడి లేకుండా ఆటలు, పాటలు, కథలు, చిత్రలేఖనం ద్వారా నేర్చుకునే అవకాశాలు కల్పించాలని సూచించారు. ప్రతి చిన్నారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ భాషా నైపుణ్యాలు, ఆలోచనా శక్తి, సృజనాత్మకతను పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో అందుబాటులో ఉన్న ఆట వస్తువులు, బోధనా సామగ్రిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తాగునీరు, పరిశుభ్రత, భద్రత అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ మహేశ్వర్, రిసోర్స్ పర్సన్లు శంకర్, ఝాన్సీ, వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీరామ నామస్మరణతో హృదయ కలశం శోభాయాత్ర



**ప్రజాపక్షం/మందమర్రి :** త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో శ్రీరామ హృదయ కలశం శోభాయాత్రను భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ప్రేమ్‌నగర్, అంగడిబజార్ ప్రాంతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరామ నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఆలయ ప్రధాన అర్చకుడు రవి పాండే, ధర్మకర్త వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రసాదం కోసం భక్తుల నుంచి బియ్యం సేకరించారు. వేదమంత్రోచ్చారణలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ శోభాయాత్ర సాగింది. శ్రీరాముని నామస్మరణతో ధర్మం, భక్తి, సేవాభావాన్ని ప్రజల్లో పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, చిన్నారులు, భక్తులు పాల్గొన్నారు.

## మండల్ సిఫారసులను పూర్తిగా అమలు చేయాలి



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** బిసిల అభ్యున్నతి కోసం మండల్ కమిషన్ సిఫారసులను పూర్తిగా అమలు చేయాలని బిసి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల మల్లయ్య డిమాండ్ చేశారు. మంచిర్యాలలోని పూలే భవన్‌లో శుక్రవారం మండల్ దివస్ సందర్భంగా నాటి ప్రధాని వీపి సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల్ కమిషన్ 33 సిఫారసులు చేస్తే కేవలం రెండే అమలవుతున్నాయని తెలిపారు. కులగణనను సత్వరం పూర్తి చేసి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలని, తెలంగాణ పంపిన 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని కోరారు. కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు రంగు రాజేశం, శ్రీరామోజు కొండయ్య, మోతె రామదాసు, కైలాసం, రవూఫ్, పాటి రాజు, బుస్స యాదగిరి పాల్గొన్నారు.

## మండలంలో ఈ నెల 11న ప్రత్యేక సమావేశం

**ప్రజాపక్షం/కౌటాల :** ఈ నెల 11న ఉదయం 11 గంటలకు కౌటాల మండలంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్ తెలిపారు. అలాగే సొంత వనరుల ఆదాయం మెరుగుదల, వీధి కుక్కలు, కోతుల నివారణ, వీధి దీపాల నిర్వహణ అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శాఖల అధికారులు తమ పరిధిలోని పురోగతి నివేదికలతో సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేశారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారం

**ప్రజాపక్షం/మోర్తాడ్:** తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారమని సుంకెట్ గ్రామ సర్పంచ్ మాక్లూర్ వనజ అన్నారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని సుంకెట్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ వారోత్సవాలను సర్పంచ్ వనజ ప్రారంభించి మాట్లాడారు. తల్లిపాలు బిడ్డకు అమృతం వంటిదన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, పిల్లలకు అన్న ప్రసాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ దేవగంగు, పంచాయతీ కార్యదర్శి చైతన్య, కారోబార్ రాజేందర్, తల్లులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి తిరిగితే చర్యలు: డిఎస్‌పి

**ప్రజాపక్షం/మావల:** అర్ధరాత్రి వేళ అకారణంగా రోడ్లపై తిరిగే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్. జీవన్‌రెడ్డి హెచ్చరించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించిన 'ఆపరేషన్ చబుత్రా' తనిఖీల్లో అకారణంగా తిరుగుతున్న 134 మందిని అదుపులోకి తీసుకుని, కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. వ్యాపార సముదాయాలను రాత్రి 10.30 గంటలకల్లా మూసివేయాలని, నేరాల నియంత్రణ కోసమే ఈ తనిఖీలు చేపట్టామని డిఎస్పీ తెలిపారు. అత్యవసర ప్రయాణికులకు మినహాయింపు ఉంటుందని, మిగతావారు అనవసరంగా తిరిగితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఐ సునీల్ కుమార్, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల్లో పోక్సో చట్టంపై అవగాహన

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని కుమారి వడూర్ జడ్పిఎస్ఎస్, కేజీబీవీ పాఠశాలల్లో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్‌హెల్ప్‌లైన్ కో ఆర్డినేటర్ సతీష్, మిషన్ శక్తి నిపుణుడు నిఖిల్ మాట్లాడుతూ మంచి స్పర్శ, చెడు స్పర్శలను గుర్తించి లైంగిక వేధింపుల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో విద్యార్థులకు వివరించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే నిర్భయంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు చెప్పాలని సూచించారు. విద్యార్తులు ఫోన్లకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ పెట్టాలన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రతా నిబంధనలు పాటించాలి



**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** విద్యుత్ లైన్ల మరమ్మతులు, బ్రేక్ డౌన్ పనుల సమయంలో సిబ్బంది తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలని ఆసిఫాబాద్ డివిజన్ ఇంజనీరింగ్ టెక్నికల్ అధికారి సుధాకర్ సూచించారు. సిర్పూర్ టి మండలంలో విద్యుత్ భద్రతపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పనుల సమయంలో వన్ మినిట్ రూల్ తప్పకుండా అమలు చేయాలని, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సుధాకర్ తెలిపారు. జిల్లాలోని 14 సెక్షన్లలో ప్రతిరోజూ భద్రతా ప్రతిజ్ఞ నిర్వహించాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అసిస్టెంట్ ఇంజనీర్ (ఎఇ) అఖిల్ అహ్మద్, సబ్ ఇంజనీర్ మీనా, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కడెం నీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్

### రోడ్డుపై రైతుల బైఠాయింపు

**ప్రజాపక్షం/జన్నారం :** కడెం ప్రాజెక్టు నుంచి వెంటనే కాలువలకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జన్నారం మండలంలోని తపాలాపూర్ గ్రామ రైతులు శుక్రవారం తపాలాపూర్ ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. నీరు అందక వరి నాట్లు వేసేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వరి నారు ఇప్పటికే ఎదిగిపోయిందని, నీటి విడుదల ఆలస్యమైతే దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి ప్రాజెక్టు కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. రాస్తారోకో కారణంగా ప్రధాన రహదారిపై కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ నిరసన కార్యక్రమంలో తపాలాపూర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.



## రెండు లక్షల ఎల్‌ఓసి అందజేత

**ప్రజాపక్షం/మోర్తాడ్‌:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామానికి చెందిన జిన్న సంతోష్‌కు తీవ్రమైన అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చేరారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్‌ను సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండు లక్షల రూపాయాల ఎల్‌ఓసి ని అందించడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్‌ను వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## తల్లిపాల వారోత్సవాలు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా మండలంలోని పిప్రి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించగా సర్పంచ్ అరికెల జనార్ధన్ పాల్గొని మాట్లాడారు. పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. తల్లిపాలు తాగే పిల్లల్లో అంటువ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. ఉపసర్పంచ్ కార్యదర్శి జితేందర్, శ్రీనివాస్, మేఘన, అర్చన పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/బాల్కొండ :** బాల్కొండ విద్యుత్ సబ్‌స్టేషన్ 33 కెవి ఫీడర్ పరిధిలో గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ కిషన్ తెలిపారు. 33/11 కెవి విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా బాల్కొండ, కిసాన్‌నగర్, బోదేపల్లి, వన్నెల్(బి), నల్లూర్, వేంపల్లి గ్రామాల్లో శనివారం ఉదయం 912 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.వినియోగదారులు సహకరించాలని కోరారు.

## విద్యార్థి సేవ ఆధ్వర్యంలో విద్యార్థి సదస్సు

**ప్రజాపక్షం/బాల్కొండ :** తెలంగాణ నవనిర్మాణంకై విద్యా ఉపాధిపై అవగాహన సదస్సును బాల్కొండ మోడల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశమై విద్యార్థుల ఉద్యమాలపై నూతన విద్యావిధానం, ప్రభుత్వ ఉపాధి కల్పన అనే అంశంపై విద్యార్థి సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు టికె.శివప్రసాద్ మాట్లాడారు. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డులో 5000కు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేయగా ప్రభుత్వంపై ఉద్యమం చేసి 7వేలకు పైగా పోస్టులు పెంచేలా ఉద్యమం చేసిన ఏకైక విద్యార్థి సంఘం అని విద్యార్థుల పక్షాన నిష్పక్షపాతంగా ఉద్యమానికి ముందుంటుందన్నారు.ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సత్యనారాయణ, రత్నాకర్, అరవింద్, సూర్య పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణంలోని గోల్‌బంగ్లా శివాజీచౌక్ వద్ద గల పట్టు చేనేత సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఖాందేష్ శ్రీనివాస్, వైద్య సంజయ్, ముఖ్యఅతిథులుగా విచ్చేయగా చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని పది మంది చేనేత కార్మికుల్ని పట్టు చేనేత సహకార సంఘం మాజీ డైరెక్టర్లను నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు బోచ్‌కర్ పాన్ శ్రీనివాస్, ఖాందేష్ ప్రశాంత్, ధోండి ఈశ్వర్, బారడ్ రమేష్‌లను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# బోనమెత్తిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు



**ప్రజాపక్షం/మోర్తాడ్‌:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతికైనా ఆషాఢ మాస బోనాల పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు భక్తిశ్రద్ధలతో నెత్తిన బోనాలు ఎత్తుకొని పోతరాజులు, పులి వేషాలతో డాన్సులు చేస్తూ గ్రామంలో పండుగ వాతావరణం తలపించారు. బోనం ఎత్తుకొని నృత్యాలు చేస్తూ కృష్ణవేణి పాఠశాల నుంచి శ్రీ వెంకటేశ్వర మందిరం ముందు నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు నృత్యాలు చేస్తూ ఇక్కడి నుంచి గ్రామంలోని పద్మశాలి రోడ్ గుండా బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేస్తూ పాఠశాల వరకు వెళ్లారు. ఈ నృత్యాలు గ్రామస్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జాబిన్, పాఠశాల ఉపాధ్యాయుడు చక్రపాణి, విద్యార్థినీ విద్యార్థులకు బోనాల ప్రాముఖ్యతను మన తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గతం మరచి బిఆర్ఎస్‌పై ఆరోపణలా ?



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని బీఆర్ఎస్ మండల నాయకులు ఖండించారు. రాష్ట్రంలో పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ పథకాన్ని ప్రవేశపెట్టిందని, వేలాది మంది పేదలకు ఇళ్లు అందించిందని తెలిపారు. ఏర్గట్ల మండలంలో కూడా ఈ పథకం కింద ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందని, సాంకేతిక కారణాలతో పనులు పూర్తి కాకపోయినా, వాటిని కమీషన్లతో ముడిపెట్టడం రాజకీయ దురుద్దేశ్యంతో చేస్తున్న ఆరోపణ మాత్రమేనన్నారు. పూర్తి కానీ పనులను పూర్తి చేయాల్సింది పోయి విరసించటం మీ అతి తెలివికి నిదర్శనం. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డిపై ఆధారాలు లేకుండా వ్యక్తిగత ఆరోపణలు చేయటం కాంగ్రెస్ నాయకుల అక్కసుకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వాన్ని విమర్శించటంతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చాలా కాలం గడిచినా, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసే పేదలకు అందించకుండా గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. నిజంగా పేద సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే నిధులు విడుదల చేసి మిగిలిన ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు.

# చేసింది గోరంత.. చెప్పేది కొండంత

### బిఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేత లక్ష్మణ్ ధ్వజం



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మండలంలో జరిగింది గోరంత అభివృద్ధేనని కానీ వారు చెప్పుకునే ప్రచారం మాత్రం కొండంతగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లెల లక్ష్మణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు క్షేత్రస్థాయిలో చేసిన కొద్దిపాటి పనులనే ఎంతో చేశామంటూ అబద్ధపు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని విమర్శించారు. మండలంలో నేటికి అనేక కీలకమైన అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ అలసత్వంతో పేరుకుపోయిన అభివృద్ధి పనులన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసి తీరుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌పై విమర్శలు చేయటం బీఆర్ఎస్ నాయకుల స్థాయి కాదని లక్ష్మణ్ మండిపడ్డారు. మండల అభివృద్ధి కోసం మహేష్‌కుమార్‌గౌడ్ ఎంతో శ్రమిస్తున్నారని హితవు పలికారు. ఇందులో భాగంగా 100 పడకల ఆస్పత్రి నిధులు మంజూరు చేయటంలో లింబాద్రిగుట్టపై రూ.4 కోట్ల నిధులతో హరిత హోటల్ కోర్టు మంజూరు చేయించటంతో పాటు అనేక అభివృద్ధి పనులకు నిధులు తీసుకవస్తూ మండలాన్ని ప్రగతిపథంలో నడిపిస్తుంటే ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి నిస్వార్ధంగా సేవలందిస్తూ నిరంతరం పేద ప్రజల పక్షాన నిలుస్తున్నారని కొనియాడారు.

# సిబిఎస్ఇ పాఠశాలల చరిత్రలో తొలిసారి సౌత్‌జోన్‌లో పతకం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మొత్తం సిబిఎస్ఈ పాఠశాలల కుటుంబానికి ఇది గర్వకారణమైన మరపురాని చారిత్రాత్మక విజయమని క్యూరియస్ తైక్వాండో అకాడమీలో మాస్టర్ వినోద్‌నాయక్ అన్నారు. నవ్యభారతి గ్లోబల్ స్కూల్ 7వ తరగతి విద్యార్థి ఎం.స్వరిత్‌తేజ్ ప్రతిష్ఠాత్మకమైన సిబిఎస్ఈ సౌత్ జోన్ 1 తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2026 లో అండర్ 14 బాలుర (2729 కేజీలు) విభాగంలో కాంస్య పతకం సాధించి చరిత్ర సృష్టించాడన్నారు. ఈ పోటీలు ఈనెల 4నుండి 8 వరకు హైదరాబాద్ పటాన్ చెరులోని ఒరిజిన్ ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా జరిగాయని అండర్ 14, 17, 19 బాలబాలికల విభాగాల్లోని ఉత్తమ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు.ఈ విజయం వెనుక నాలుగు సంవత్సరాల నిరంతర కృషి కఠినమైన శిక్షణ, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం ఉన్నాయన్నారు. స్వరిత్‌తేజ్ చూపిన నిరంతర ప్రయత్నం జిల్లాకు అపారమైన గౌరవాన్ని తీసుకవచ్చిందని, ఇదొక చారిత్రాత్మకమైన మైలురాయి అని సిబిఎస్ఈ సౌత్‌జోన్ 1 చరిత్రలో జిల్లా నుంచి పతకం సాధించిన తొలి క్రీడాకారుడిగా స్వరిత్‌తేజ్ నిలిచాడన్నారు. అంతకాకుండా ప్రతిష్ఠాత్మక పోటీల్లో జిల్లా సిబిఎస్ఈ పాఠశాలల నుంచి వచ్చిన తొలి పతకం కూడా ఇదే కావటం విశేషమన్నారు. ఈ అద్భుతమైన చారిత్రాత్మక విజయాన్ని సాధించిన స్వరిత్‌తేజ్‌కు ఆయన తల్లిదండ్రులకు నవ్యభారతి గ్లోబల్ స్కూల్ యాజమాన్యానికి క్యూరియస్ తైక్వాండో అకాడమికి, తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ నిజామాబాద్‌కు కోచ్ మాస్టర్ వినోద్‌నాయక్‌కు అభినందనలు, భవిష్యత్తులో మరెన్నో జాతీయ, అంతర్జాతీయ పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి జిల్లాకు మరింత కీర్తి తీసుకరావలని ఆకాంక్షిస్తున్నామన్నారు.




# ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/మోర్తాడ్‌:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బాలికల పాఠశాలలో ఉద్యోగ ఉపాధ్యాయులు శుక్రవారం మధ్యాహ్నం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్‌సి వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఎ లను తక్షణమే విడుదల చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్‌సి అనుబంధ సంఘాలు మద్దతు ప్రకటించి, ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై సానుకూలంగా స్పందించి, పిఆర్‌సి అమలు, పెండింగ్ డిఎల చెల్లింపు, ఇతర సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

# బెంగళూరులో జరుగుతున్న ఒబిసి 11వ జాతీయ మహాసభల్లో బిసి శ్రేణులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఓబీసీ 11వ జాతీయ మహాసభల్లో జిల్లా బీసీ శ్రేణులు పాల్గొన్నారు. శుక్రవారం మండల సిఫారసులు అమలై బీసీలకు రిజర్వేషన్లు వచ్చిన సందర్భంగా ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా ఓబీసీ జాతీయ మహాసభలను నిర్వహిస్తుంటారు. ఈ సంవత్సరం 11వ ఓబీసీ జాతీయ మహాసభలను కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో నిర్వహించారు.జిల్లా నుండి పెద్ద ఎత్తున బీసీ శ్రేణులు కదిలివెళ్లారు.దేశంలో ఎక్కడ బీసీ కార్యక్రమం జరిగిన జిల్లా నుండి పెద్ద ఎత్తున పాల్గొని నిజామాబాద్ గళాన్ని వినిపించటం సంతోషంగా ఉందన్నారు. బెంగళూరులో జరుగుతున్న ఓబీసీ జాతీయ మహాసభల్లో పాల్గొన్న వారిలో నరాల సుధాకర్‌తో కలిసి రవీందర్, కొయ్యాడ శంకర్, మాదవేడి వినోద్‌కుమార్, చంద్రకాంత్, శ్రీలత, శ్రీనివాస్, చంద్రమోహన్, భూమన్న, బాలన్న, శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

# పిజి ఎంట్రెన్స్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

### ఒకే కళాశాల నుండి 10 మంది ఎంపిక



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఏకంగా 10 పీజీ సీట్లు సాధించి అబ్బురపర్చారు. పీజీ సెట్ 2026 ఫలితాల్లో కళాశాలకు చెందిన ఏడుగురు స్టాటిస్టిక్స్ మరో ముగ్గురు తెలుగు విభాగంలో మంచి ర్యాంకు సాధించి కాకతీయ యూనివర్శిటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ జైనబ్ తెలిపారు. కళాశాలలోని 13 మంది స్టాటిస్టిక్స్ విద్యార్థులు పీజీ ఎంట్రెన్స్‌కు దరఖాస్తు చేసుకోగా అందులో ఏడుగురు కాకతీయ యూనివర్సిటీకి మరొకరు ప్రతిష్ఠాత్మక సెంట్రల్ యూనివర్శిటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు. కళాశాలకు చెందిన గాయత్రి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి ఎంపికైంది. అలాగే బి. జ్యోతి, బి.హారిక, బి.అంజలి, ఎల్.అనూష, ఎన్.ఐశ్వర్య, బి.అనూరాధ, బి.అశ్విని ఎంఎస్సీ స్టాటిస్టిక్స్ లో కాకతీయ యూనివర్సిటీ ఆహ్వానించిందని విభాగాధిపతి జంగిటి స్వర్ణలత పేర్కొన్నారు. తెలుగు సోనిక, గౌతమి, ఝాన్సీ కూడా ఎంఏ తెలుగు గ్రూప్‌లో కాకతీయ యూనివర్సిటీకి ఎంపికయ్యారు. విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దిన అధ్యాపకులు జంగిటి స్వర్ణలత, సుధాసింధు,లక్ష్మీ, ప్రేమల, సీజీసీ కోఆర్డినేటర్ భార్గవిని ప్రిన్సిపాల్ జైనబ్ అభినందించారు.

# కార్యకర్తలను నాయకులుగా చేసేందుకు పుట్టిన పార్టీ జనసేన

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జనసేన పార్టీ కార్యకర్తలను నాయకులుగా చేసేందుకు పుట్టిన పార్టీ అని వెల్లడించారు. జనసేన పార్టీ నిజామాబాద్, జహీరాబాద్ జిల్లాల సన్నాహాక సమావేశం 8న జిల్లా కేంద్రంలోని సుగుణ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర నాయకుడు మీసాల శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న రోజులలో జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ కేంద్రంలో గానీ, రాష్ట్రంలో గానీ కీలకంగా మారబోతున్నారన్నారు. 8న నిర్వహించబోయే సన్నాహాక సమావేశానికి రాష్ట్రంలోని ముఖ్య నాయకులందరూ విచ్చేస్తున్నారని కార్యకర్తలందరూ పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జనసేన రాష్ట్ర అబ్జర్వర్ శర్మ, మీడియా ఇన్‌ఛార్జి దుంపటి శ్రీనివాస్, నాయకులు సంతోష్, అజయ్, రమేష్ పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మిరెడ్డికి సన్మానం



**ప్రజాపక్షం/లోకేశ్వరం** : లోకేశ్వరం మండల కేంద్రంలోని నూతనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన నల్ల లక్ష్మి రెడ్డి కి పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి సత్కరించారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో ప్రెస్ క్లబ్ కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు.లక్ష్మి రెడ్డి నాయకత్వంలో ప్రెస్ క్లబ్ మరింత అభివృద్ధి చెందాలని అధ్యక్షులు పి ఆర్ టి యు అధ్యక్షులు రాజారం సురేష్ రావు,రాజేందర్ దేవేందర్ మరియు ఆత్మ చైర్మన్ నర్సారెడ్డి తెలిపారు.

## రామకృష్ణ విద్యాశాలలో ముందస్తు బోనాల వేడుకలు



**ప్రజా పక్షం/లోకేశ్వరం** : మండల కేంద్రం లోని రామకృష్ణ విద్యాశాలలో శుక్రవారం ముందస్తుగా బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించి,సంప్రదాయాలను తెలియజేశారు.పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మంజులాపూర్ ప్రభుత్వ పాఠశాల బోనాల సంబరాలు

### భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించిన విద్యార్థులు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్** : నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంజులాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు,స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల నుంచి బాజా భజంత్రీల నడుమ విద్యార్థులు బోనాలతో ఊరేగింపుగా గ్రామంలోని అమ్మవారి ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. విద్యార్థులు ప్రదర్శించిన సంప్రదాయ వేషధారణలు,సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ జానపద వైభవాన్ని ప్రతిబింబించాయి.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిద్ధ పద్మ,ఉపాధ్యాయులు హేమలత,సంతోష్,రాజేందర్,శ్రీనివాస్, మసియుద్దీన్, విద్యారాణి,సత్తయ్య,సునీత,ముత్తన్న,రాజ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి బిజెపితో తోడ్పాటు:మేడపాటి ప్రకాష్ రెడ్డి



**ప్రజాపక్షం/ఎడపల్లి**: నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధికి బిజెపి ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తుందని, ప్రతి సర్పంచ్‌కు ఎంపీ లాడ్స్ నిధులు మంజూరు చేస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, బోధన్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వడ్డీ మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయం వద్ద పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ ఎంపీ లాడ్స్ నిధులు రూ. 4.5 లక్షలతో నిర్మించనున్న షెడ్డుకు వారు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బోధన్ నియోజకవర్గానికి రూ. 70లక్షల ఎంపీ లాడ్స్ నిధులు మంజూరు కాగా, అందులో ఎడపల్లి మండలంలో వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 16లక్షలు కేటాయించామని పేర్కొన్నారు. ప్రస్తుతం బిజెపి సర్పంచ్‌లు ఉన్న గ్రామాల్లో అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నప్పటికీ, రాబోయే రోజుల్లో రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లకు, ఎంపీ నిధులు అందచేస్తామని హామీనిచ్చారు. ఇటీవల నిర్వహించిన వర్ణయాగం ఫలితంగానే వర్షాలు కురుస్తున్నాయని, ఇది రైతులకు ఎంతో ఊరట కలిగించిందని వారన్నారు. వర్షాలు పడుతున్న సమయంలో కాకుండా, వర్షభావ పరిస్థితులు ఉన్నప్పుడు నిజాంసాగర్, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు 24గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, ఎడపల్లి గ్రామ సర్పంచ్ కందగట్ల రాంచందర్, బిజెపి మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్, బ్రహ్మణపల్లి సర్పంచ్ హన్మంతు, మాజీ సర్పంచ్ శ్రీధర్, బిజెపి నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సాంగ్వి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు



**ప్రజా పక్షం /దిలావర్‌పూర్** : దిలావర్పూర్ మండలం లోని సాంగ్వి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు సంప్రదాయబద్ధంగా అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆటలు,పాటలు,సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు.పోతరాజు వేషధారణలో విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల సంప్రదాయ వేషధారణలు, నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. బోనాల పండుగ విశిష్టతను తెలియజేస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. పండుగలను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడం గురువుల బాధ్యత అన్నారు.విద్యార్థులు పండుగల ఆచారాలు,విశిష్టతను తెలుసుకుని వాటిని ఆచరించాలని సూచించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుగుణ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## దిలావర్‌పూర్ గ్రామంలో డ్రై డే అవగాహన




**ప్రజాపక్షం/దిలావర్‌పూర్** : దిలావర్‌పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేకంగా డ్రై డే అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం (హెల్త్ క్యాంప్) ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ ప్రియాంక, ఎంపీఓ గోవర్ధన్, పలువురు స్థానిక నాయకులు, ఆరోగ్య సిబ్బంది హాజరయ్యారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతీ శుక్రవారం డ్రై డేగా పాటించి పరిశుభ్రతను కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ నిషేధంపై కఠిన చర్యలు : సింగిల్ యూజ్ (ఒకేసారి వాడే) ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు,ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు పక్కాగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు వేగవంతం చేశారు.దిలావర్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలువురు వ్యాపారులకు ఎంపీఓ గోవర్ధన్ నోటీసులు జారీ చేశారు.ప్లాస్టిక్ కవర్లు వాడినా,నిషేధిత ప్లాస్టిక్ విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనిల్,ఆశా కార్యకర్తలు,గ్రామపంచాయతీ సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీలాయిపేట్‌లో ఇంటింటికీ చెత్తబుట్టల పంపిణీ

### తడి, పొడి చెత్త వర్గీకరణపై ప్రత్యేక అవగాహన

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్** : పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన గ్రామీణ వాతావరణాన్ని అందించే దిశగా నీలాయిపేట్ గ్రామపంచాయతీలో కీలక అడుగు పడింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పరిసరాల పరిశుభ్రతను కాపాడటం, ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికీ తడి,పొడి చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ సుమలత భీమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పంచాయతీ అధికారి (డిపిడివో) శ్రీనివాస్,ఎంపీఓ శ్రీనివాస్ గౌడ్ హాజరై చెత్తబుట్టలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతీ ఇంట పుట్టే చెత్తను ప్రారంభంలోనే తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేయడం వల్ల గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సులువవుతుందని తెలిపారు.సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా బంద్ చేయాలని పిలుపునిచ్చారు.తడి చెత్త ద్వారా ప్రకృతి ఎరువు తయారీకి అవకాశం ఉంటుందని,ప్లాస్టిక్ లేని గ్రామాలుగా మారినప్పుడే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.సర్పంచ్ సుమలత భీమేష్ మాట్లాడుతూ... నీలాయిపేట్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని, గ్రామస్తులందరూ సహకరించి చెత్తను రోడ్లపై వేయకుండా కేవలం పంచాయతీ సరఫరా చేసిన చెత్తబుట్ల్లోనే వేసి రిక్షా/వాహన సిబ్బందికి అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నెమలి అర్జున్, వార్డు సభ్యులు సురేష్,స్వప్న,మీనాకుమారి,శ్యామలతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది,పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ యాప్ ద్వారానే ఇకపై ఎరువుల బుకింగ్

### ఇన్‌చార్జి ఎఒ బద్దం లావణ్య

**ప్రజాపక్షం/భీమ్‌గల్** : రైతులకు ముఖ్యమైన సమాచారం ఇక నుంచి యూరియాతో పాటు ఇతర అన్ని రకాల ఎరువులను 'ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్' కేంద్ర ప్రభుత్వయాప్‌తోనే మాత్రమే బుక్ చేసుకోవల్సి ఉంటుందని వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి ఏఓ లావణ్య అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు ఉపయోగిస్తున్న స్టేట్ యాప్‌తో ఎరువుల బుకింగ్ సేవలు అందుబాటులో ఉండవని అధికారులు తెలిపారు. రైతులు తమ మొబైల్ ఫోన్‌లో కేంద్ర ప్రభుత్వ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని నమోదు చేసుకోవాలి బుకింగ్ ప్రక్రియలో ఆధార్ కార్డుకు లింకైన మొబైల్ నెంబర్‌కే ఓటీపీ వస్తుందని , కావున ఆధార్‌కు సరైన మొబైల్ నెంబర్ లింక్ చేయని రైతులు ముందుగానే సంబంధిత సేవా కేంద్రాలు లేదా ఆధార్ నమోదు కేంద్రాల్లో మొబైల్ నెంబర్‌ను అప్‌డేట్ చేసుకోవాలని అధికారులు సూచించారు. ఎరువులు సకాలంలో సరఫరాల, పారదర్శకత, రైతులవివరాల ధృవీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త విధానాన్ని అమలులోకి తీసుకవచ్చినట్లు తెలిపారు. యాప్ ఇన్‌స్టాలేషన్ లేదా బుకింగ్ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురైతే సమీప వ్యవసాయ విస్తీర్ణాధికారి రైతు వేదిక లేదా ఎరువుల డీలర్లను సంప్రదించాలని రైతులకు సూచించారు.

## ఢిల్లీలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ భేటీ



**ప్రజాపక్షం/భైంసా** : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఢిల్లీలో భేటీ అయ్యారు. నియోజకవర్గానికి చెందిన పలు సమస్యలను విన్నవించేందుకు నిన్న సాయంత్రం ఎమ్మెల్యే పటేల్ ఢిల్లీ వెళ్లారు. అందులో భాగంగానే కేంద్ర మంత్రులను కలుస్తున్నారు.కేంద్ర మంత్రితో ఎమ్మెల్యే పలు అంశాలను చర్చించారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




**ప్రజాపక్షం /కుంటాల** : విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణ అంకితభావంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రిన్సిపాల్ ఏత్రజ్ రాజు ఆకాంక్షించారు. శనివారం ఆదర్శ పాఠశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ సంవ త్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే సంబురాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎత్రజ్ రాజు మాట్లాడుతూ... విద్యార్థులు లక్ష్యంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని,క్రమశిక్షణ,సమయపాలన,ఉపాధ్యాయుల సూచనలు విజయానికి పునాదిగా భావించాలని సూచించారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శ నలు అలరించాయి.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు,పాల్గొన్నారు.

## మన్మద్ నుండి లోకేశ్వరం వరకు రోడ్లు మరమ్మత్తులు

**ప్రజాపక్షం/లోకేశ్వరం** : లోకేశ్వరం మండలంలోని మన్మద్ కమాన్ నుండి లోకేశ్వరం వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రయాణికులకు ఇక్కట్లు కాకుండా ప్రయాణికుల సురక్షితం కోసం రోడ్డు మరమ్మత్తులు చేయడం జరిగింది అని సర్పంచ్ లలిత భోజన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్ గీతా భవాని,సాయి ,ప్రసాద్,శంకర్ గౌడ్,వీడిసి సభ్యులు రమేష్ రెడ్డి,బోజారెడ్డి రాములు,తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని కురన్నపేట్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. వెంకటేశ్వర్లు,జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న,మండల విద్యాధికారి సిద్ధ పద్మ సంయుక్తంగా సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులు పాఠశాల ఆవరణ,తరగతి గదులు,వంటశాలలతో పాటు విద్యార్థులకు కల్పించిన వివిధ వసతులను నిశితంగా పరిశీలించారు.అనంతరం విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన, మౌలిక సదుపాయాలపై పలు సూచనలు చేశారు.పాఠశాల ఆవరణలో నెలకొన్న పరిశుభ్రత,విద్యార్థుల క్రమశిక్షణ,ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని చూసి అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు,డీఈఓ భోజన్న ప్రత్యేక సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలో ఇదే తరహా ప్రమాణాలు కొనసాగిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఉపాధ్యాయులకు స్పష్టం చేశారు.

## తల్లిపాలే శిశుకు తొలి టీకా

ప్రజాపక్షం/ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ అనురాధ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ శిశు వైద్య నిపుణులు డా. మహేష్ రెడ్డి, డా. హర్ష ముఖ్య అతిథులుగా హాజరై బాలింతలు, గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, శిశువు జన్మించిన వెంటనే వచ్చే తొలి మూడు రోజుల ముర్రుపాలు (కొలస్ట్రం) తప్పనిసరిగా బిడ్డకు పట్టించాలని సూచించారు.ముర్రుపాలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని అందించే అమూల్యమైన ఆహారమని, ఒక టీకా ఇచ్చినంత రక్షణను కల్పిస్తాయని తెలిపారు.పుట్టిన శిశువుకు స్నానం ఎలా చేయాలి, తల్లిపాలు సరైన విధంగా ఎలా పట్టాలి, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాల గురించి వివరించారు. ప్రతిరోజూ గుడ్లు, పాలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు వంటి పోషకాహారం తీసుకోవాలని, శిశువుకు స్నానం చేయించే ముందు నూనెతో మృదువుగా మర్దన చేయడం మంచిదని సూచించారు.మూఢనమ్మకాలను నమ్మి శిశువు బొడ్డు చుట్టూ వాతలు పెట్టడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని, పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. డా. స్రవంతి, డా. రవళిక, డా. శ్రీకాంత్, ఆసుపత్రి సిబ్బంది, బాలింతలు, తల్లిదండ్రులుపాల్గొన్నారు.

**గోదావరిఖని :** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా రామగుండం నగరపాలక 21, 22, 23, 46వ డివిజన్ల అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహించారు. మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యత, పౌష్టికాహారం, ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై అవగాహన కల్పించారు. సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కన్నూరి శంకర్, భాగ్యలక్ష్మి, బెంద్రం రాజిరెడ్డి, సునీత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత, మెడికల్ ఆఫీసర్ అలేఖ్య, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

# 15న సీఎం చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### వీడియో కాన్ఫరెన్స్‌లో

### మంత్రులు ఉత్తమ్, తుమ్మల,జూపల్లి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా 1 కోటి 6 లక్షల స్మార్ట్ రేషన్ కార్డులను ఆగస్టు 15న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,జూపల్లి కృష్ణారావు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.రేషన్ కార్డుల పంపిణీకి జిల్లాల్లో ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.ప్రాజెక్టుల్లో లభ్యమయ్యే నీటిని తాగు, సాగు నీటి అవసరాలకు శాస్త్రీయంగా వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పంట మార్పిడి విధానాలతో రైతులకు నష్టాలు నివారింపబడి, అధిక ఆదాయం సమకూరుతుందన్నారు. పంట కుంటల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. రైతులకు సాగు నీటి లభ్యతపై స్పష్టతనిచ్చేందుకు గ్రామ స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలు ఏర్పాటు చేయాలని సీఎస్ సంజయ్ జాజు పేర్కొన్నారు.అలాగే వన మహోత్సవం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసి, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు.నిర్మల్ జిల్లాలో ఏర్పాట్లు వేగవంతం: కలెక్టర్ భవేష్ మిశ్రావీడియో కాన్ఫరెన్స్ అనంతరం నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. వన మహోత్సవ లక్ష్యాలను సాధించడంతో పాటు మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామ ఇరిగేషన్ అడ్వైజరీ కమిటీల ద్వారా రైతులకు నీటి వినియోగం, ప్రత్యామ్నాయ పంటలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు,కిషోర్ కుమార్, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే,డీఆర్ఓ రమేష్,డీఆర్డీఓ విజయలక్ష్మి, డీఎస్వో రాజేందర్,డీఈఓ భోజన్న,జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ పాఠశాలలో అంగరంగ వైభవంగా మెహెంది ఉత్సవ్



ప్రజాపక్షం/భైంసా : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబించే బోనాల పండుగను నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.మెహేంది ఉత్సవ్‌తో పాటు జరిగిన బోనాల వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పండుగ శోభను తీసుకొచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి హాజరై అమ్మవారికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలు సమర్పించి ఉత్సవాలను ప్రారంభించారు.విద్యార్థులు డోలు వాయిద్యాల నడుమ పోతురాజుల నృత్యాలు, జానపద కళారూపాలతో అందరినీ అలరించారు. పాఠశాల ప్రాంగణమంతా తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ సంస్కృతి, ఆచారాలు, సనాతన ధర్మ విలువలు ప్రతి విద్యార్థికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడం విద్యాసంస్థల బాధ్యత అని పేర్కొన్నారు.విద్యార్థులు తమ మూలాలను,పండుగల విశిష్టతను గుర్తుంచుకొని సంస్కృతిని భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. మెహేంది ఉత్సవం సందర్భంగా విద్యార్థినులు మైదాకు ప్రాముఖ్యతను వివరించారు. ఆషాఢ మాసంలో మెహేంది ధరించడం ఆరోగ్యపరంగా ప్రయోజనకరమని, ఇది భారతీయ సాంప్రదాయంలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని తెలిపారు.అనంతరం ఇటీవల నిర్వహించిన మాస పరీక్షలు, ఐఐటీ ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అభినందించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు.

## వశిష్ట ఉన్నత పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ సంబురాలు



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే బోనాల పండుగ సంబరాలను నిర్మల్ పట్టణంలోని వశిష్ట ఉన్నత పాఠశాలలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారి,పోతరాజుల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా దుర్గామాత చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం విద్యార్థినులు,ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తిపాటలకు విద్యార్థులు చేసిన నృత్యాలు,ఆటపాటలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ అనగానే అందరికీ ముందుగా గుర్తుకొచ్చేది విశిష్టమైన బోనాల పండుగ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ ఉత్సవాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని,ప్రతీ పల్లెలో ప్రజలు ఎంతో పవిత్రంగా, ఉత్సాహంగా జరుపుకుంటారని తెలిపారు. భావితరాలకు మన సంస్కృతీ సంప్రదాయాలను అందించాలనే ఉద్దేశంతోనే పాఠశాలలో ఇలాంటి వేడుకలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## కొత్త చేయూత పింఛన్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ



ప్రజాపక్షం /దిలావర్ పూర్ : దిలావర్‌పూర్ మండలంలో కొత్తగా మంజూరు కానున్న చేయూత పింఛన్ల అమలు ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇందులో వితంతు పింఛన్లు, ఒంటరి మహిళల పింఛన్లు, వికలాంగుల పింఛన్లు, కల్లుగీత కార్మికుల పింఛన్లు, బోదకాల పింఛన్లు, హెచ్ఐవీ బాధితులు,డయాలసిస్ రోగులకు అందించే చేయూత పింఛన్లకు సంబంధించిన మార్గదర్శకాలు,అర్హత ప్రమాణాలు,దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలపై అధికారులు వివరించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో మండల సమైక్య అధ్యక్షురాలు ముస్కు సునీత,ఎంపీడీఓ అరుణ రాణి,ఎంపీవో గోవర్ధన్, ఏపీఎం అడ్డిగ భోసు, ఆర్ఐ , ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్, సీసీలు పోశెట్టి, శ్రీనివాస్,ముత్యం,మహేష్ (ఎంఎస్ అకౌంటెంట్),గంగాధర్ (డేటా ఎంట్రీ ఆపరేటర్),మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,వీవోఏలు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్లకు దరఖాస్తులు

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ విజ్ఞప్తి




ప్రజాపక్షం/భైంసా : ముధోల్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య విజ్ఞప్తి చేశారు.నూతనంగా వృద్ధాప్య, వితంతు,వికలాంగుల పెన్షన్ల కోసం అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.పెన్షన్‌కు సంబంధించిన విధి విధానాలను తెలుసుకొని,సంబంధిత దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి,అవసరమైన పత్రాలను జత చేసి సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలి.దరఖాస్తు సమర్పించిన తప్పనిసరిగా రసీదు తీసుకొని భద్రపరచుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## 10న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే జైల్ భరోను విజయవంతం చేయాలి

### సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో

### కరపత్రాల విడుదల



ప్రజాపక్షం/ఖానాపూర్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈ నెల 10న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు నంది రామయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఖానాపూర్ పట్టణంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జైల్ భరో కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను పక్కనబెట్టి, కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేలా 10 గంటల పని విధానాన్ని తీసుకురావడం దారుణమన్నారు. అలాగే ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని,వీబీజీరాంజీ విధానాన్ని, విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు. రైతుల పంటలకు మద్దతు ధరతో కూడిన గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు నిర్వహిస్తున్న ఈ నిరసన పోరాటంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, జిల్లా అధ్యక్షుడు డాకూర్ తిరుపతి, నాయకులు జక్కుల రాజన్న, మధు, నర్సింగరావు, గోరే బాయ్,లచ్చన్న,శ్రీనివాస్,నారాయణ,నరసాగౌడ్,శంకర్, నర్సరాజు,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

### బోథ్ పట్టణ పద్మశాలి సంగం అధ్యక్షుడు భోజన్న

ప్రజాపక్షం/బోథ్ : జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బోథ్ పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చేనేత కార్మికుల సేవలను స్మరించుకుంటూ వారికి సంఘం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మేరుగు భోజన్న మాట్లాడుతూ చేనేత వృత్తి మన సంప్రదాయానికి ప్రతీక అని,చేనేత కార్మికుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.జాతీయ చేనేత దినోత్సవం ద్వారా చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం ఎంతో అవసరమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మాసం అనిల్,సభ్యులు ఆడెపు ప్రసాద్,వడ్లకొండ సురేందర్,తడక పోశెట్టి,గుండు మల్లేష్,సిరిపురం సత్తయ్య, జక్కుల వెంకటేష్,సగ్గం దాస్,కట్కూరి సాయి,కొండ స్వామి,రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

